తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
08 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :



## మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి

### ○ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి కలెక్టర్ తో కలిసి ఎక్సైజ్ అధికారులతో సమీక్ష

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 జనంసాక్షి:** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సమీక్ష జరిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇటీవలి కాలంలో పల్లెల్లో గుడుంబా, నాటుసారా విక్రయాలు మళ్ళీ మొదలైనట్లు తెలుస్తోందని, ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే ఇలాంటి మత్తు పదార్థాల నిరోధానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తూ వారి భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్న గంజాయి విక్రయాలపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ఎన్ ఫోర్సుమెంట్, ఎక్సైజ్ బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని, ఎక్కడ కూడా మత్తు పదార్థాల జాడ కానరాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా కల్తీకల్లు విక్రయాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడైనా కల్తీ కల్లు కారణంగా అవాంచనీయ ఘటనలు జరిగితే, అందుకు ఎక్సైజ్ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగిస్తున్నల్ప్రాజోలం, డైజోఫాం, క్లోరోఫాం ఎక్కడి నుండి వస్తుంది, సరఫరాదారులు ఎవరు అనే మూలాలను అన్వేషించి, సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అవసరమైతే పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని, జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్,ల్ప్రాజోలం, గుడుంబా, నాటుసారా వంటివి ఉనికిలో లేకుండా జిల్లాను మత్తు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారి గీత, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి.శ్రీధర్, సూపరింటెండెంట్ నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### బీబీపేట పిఏసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (జనంసాక్షి):**
కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్ ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన చైర్మన్‌గా సుతారి రమేష్ ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.

వార్తా లోపలి పేజీలో

## కూలి పని కోసం వచ్చి పాముకాటుకు గురై చికిత్స కోసం తరలింపు

**గాంధారి అక్టోబర్ 7 జనంసాక్షి :**
కూలి పని కోసం వచ్చి రక్తపింజర పాము కాటుకు గురై వ్యక్తి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించడం జరిగింది. వివరాలలోకి వెళితే కామారెడ్డి జిల్లాగాంధారి మండలంలోని అగ్నిమాపక కేంద్రం సమీపంలో లింగంపేట్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గోపాల్ వ్యవసాయ కూలి పని కోసం ఇక్కడికి వచ్చి కూలి పని చేస్తుండగా అకస్మాత్తుగా రక్తపింజర కాటు వేయడంతో అక్కడున్న తోటి రైతులు గాంధారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కేవలం ఇంజక్షన్ చేసి మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్సులో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.





## ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

### 24 గంటలూ సీసీ కెమెరాలతో నిఘా ఉంచాలి:

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..

**కామారెడ్డి జిల్లా ప్రత్తినిది అక్టోబర్ 7 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నెలవారీ తనిఖీలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులతో కలిసి ఈవీఎం గోదామును కలెక్టర్ పరిశీలించారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పటిష్టమైన బందోబస్తు కొనసాగించాలని సూచించారు. గోదాము పరిసరాలను 24 గంటల పాటు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వీణవంక లో పోలీసుల నాకా బందీ

### హుజురాబాద్ ఏసిపి మాధవి



**వీణవంక అక్టోబర్ 7(జనంసాక్షి)**
వీణవంక అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ,నేరాల నివారణతో పాటు రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు వీణవంక పోలీసులు బుధవారం రాత్రి 9 గంటల నుండి రాత్రి 11గంటలవరకు విస్తృత తనిఖీలు చేపట్టారు. వీణవంక మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై పోలీసు అధికారులు వాహనాలను నిలిపి ముమ్మరంగా 'నాకాబందీ' నిర్వహించారు. హుజరాబాద్ ఏసిపి మాధవి ,జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్,ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనాలను పోలీసులు నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులను గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రయాణాల్లో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ నాకాబందీ కార్యక్రమంలో ఏ ఎస్ఐ వెంకటరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య,స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## కొరకొప్పుల సత్యనారాయణ మృతి

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, అక్టోబర్ 07, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సుందిల్ల గ్రామంలో ప్రముఖ సుందిల్ల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా బుధవారం సాయంత్రం వారి చిత్రపటానికి రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ రాజ్ ఠాగూర్ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కోరు కొప్పుల సత్యనారాయణ గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, తమకు ఎంతో తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సుందిళ్ల సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజామాబాద్ మార్కెట్ కమిటీ పీఠంపై 'నాయక్‌పోడు' వర్గం గురి

- **నామినేటెడ్ పదవుల్లో సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ పెద్దలపై ఒత్తిడి.**
- **కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తారా? వర్గ రాజకీయాల నేపథ్యంలో ఉత్కంఠ**
- **సామాజిక సమీకరణాల లెక్క తేలేనా? ఆశావహుల్లో జోరుగా లాబీయింగ్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 జనంసాక్షి:**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లో నామినేటెడ్ పదవుల పందేరం రసవత్తరంగా మారుతోంది. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కీలకమైన పదవుల భర్తీపై దృష్టి సారించడంతో ఆశావహుల్లో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా ప్రతిష్టాత్మకమైన నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు 'నాయక్‌పోడు' సామాజిక వర్గం నుంచి తీవ్ర ప్రయత్నాలు మొదలైనట్టు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. కేవలం ఎన్నికల వేళ ఓటు బ్యాంకుగా మాత్రమే తమను ఉపయోగించుకుని, పదవుల కేటాయింపు వచ్చేసరికి పక్కన పెట్టడం తగదని, ఈసారైనా తమకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని ఆ వర్గ నేతలు గట్టిగా కోరుతున్నారు.

**'పార్టీ కోసం శ్రమించాం పదవుల్లోనూ భాగం కావాలి'**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి క్షేత్రస్థాయిలో తాము చేసిన శ్రమను నాయక్‌పోడు సామాజిక వర్గ నాయకులు గుర్తుచేస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, అలాగే ఎన్నికల సమయాల్లో తమ వర్గం ఓట్లు ఏకపక్షంగా పార్టీ విజయానికి దోహదపడ్డాయని వారు పేర్కొంటున్నారు. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కీలకమైన నామినేటెడ్ పదవుల భర్తీలో మాత్రం తమ వర్గానికి తగిన ప్రాతినిధ్యం లభించలేదనే అసంతృప్తి ఆ వర్గంలో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈసారైనా మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం రూపంలో తమకు రాజకీయ గుర్తింపు దక్కాలనే డిమాండ్‌ను పార్టీ పెద్దల ముందు గట్టిగా వినిపిస్తున్నారు.

**పదవుల కోసం ప్రదక్షిణలు తీవ్రతరమవుతున్న లాబీయింగ్**
మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు ఇతర నామినేటెడ్ పోస్టులను ఆశిస్తున్న నాయక్‌పోడు వర్గ ఆశావహులు ఇప్పటికే స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను, ప్రజాప్రతినిధులను కలుస్తున్నారు. తమ వర్గానికి పట్టున్న ప్రాంతాల వివరాలను, సంఖ్యాబలాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్తున్నారు. వివిధ సామాజిక వర్గాల నుంచి నాయకులు ఎవరి ప్రయత్నాల్లో వారు నిమగ్నమై ఉండగా, తాజాగా నాయక్‌పోడు వర్గం కూడా బరిలో నిలవడం జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. పదవి దక్కించుకునేందుకు కొందరు ముఖ్య నేతల ద్వారా అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది.



**అధిష్ఠానం ముందున్న సవాళ్లు.. సామాజిక సమీకరణాల లెక్కలు**
మరోవైపు, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై పార్టీ అధిష్ఠానం తీవ్రంగా మథనపడుతున్నట్లు సమాచారం. అన్ని సామాజిక వర్గాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని భావిస్తున్న కాంగ్రెస్ నాయకత్వానికి ఈ నామినేటెడ్ పదవుల కేటాయింపు ఒక పరీక్షలా మారింది. పార్టీ కోసం కష్టపడ్డ నేతల సేవలకు గుర్తింపు ఇవ్వడంతో పాటు, స్థానిక రాజకీయ సమీకరణాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఏ వర్గానికి ఏ పదవి ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుందనే కోణంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడే వరకు నాయక్‌పోడు వర్గంతో పాటు ఇతర ఆశావహులు కూడా తమ ప్రయత్నాలను ఆపే ప్రసక్తే లేదని స్పష్టమవుతోంది. మొత్తానికి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ పీఠం ఎవరిని వరిస్తుంది? అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపుతుంది? అనే విషయాలపై ఉమ్మడి జిల్లా రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది.

## విశాఖ బీచ్‌లో విషాదం

**ప్రాణాలు కోల్పోయిన నిజామాబాద్ యువకుడు**

**స్నేహితులతో కలిసి వైజాగ్ వెళ్లిన వికాస్ దుర్మరణం**

**హమాల్‌వాడిలో విషాద ఛాయలు**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 జనం సాక్షి:**
విశాఖపట్నం బీచ్‌లో జరిగిన ఓ విషాద ఘటనలో నిజామాబాద్ నగరానికి చెందిన యువకుడు తమ్మిశెట్టి వికాస్ (దుర్మరణం చెందాడు) ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం నాడు తన స్నేహితులతో కలిసి సరదాగా విశాఖపట్నం వెళ్లిన వికాస్ అక్కడ జరిగిన ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం అందింది. మృతులలో వికాస్ కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుని వద్ద లభించిన ఆధార్ కార్డుల ఆధారంగా వివరాలు సేకరించిన విశాఖపట్నం పోలీసులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో నిజామాబాద్ మూడో టౌన్ పోలీసుల విచారణలో వికాస్ నగరంలోని హమాల్‌వాడికి చెందిన యువకుడిగా నిర్ధారణ అయింది. నిజామాబాద్ నగరంలోని హమాల్‌వాడి ప్రాంతంలో తల్లిదండ్రులతో కలిసి వికాస్ నివాసం ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. కుమారుడి అకస్మిక మరణవార్త విన్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు వారి ఇటికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వికాస్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి అతని తల్లిదండ్రులు విశాఖపట్నానికి బయలుదేరినట్లు స్థానికులు వెల్లడించారు. యువకుడి ఆకస్మిక మృతితో హమాల్‌వాడి ప్రాంతంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. ఈ దుర్ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విశాఖపట్నం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది

## భీమన్నను దర్శించుకున్న బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామివారిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ బాల మాయాదేవి (ఐఏఎస్) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతకుముందు భీమేశ్వర వసతి గృహానికి చేరుకున్న ఆమెకు వేములవాడ ఆర్డీవో కె.ఎస్.బి. కుమారి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీకి అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, క్షేత్ర సంప్రదాయం ప్రకారం కుటుంబ సమేతంగా కోడె మొక్కు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఏవో జయ కుమారి స్వామి, అమ్మవార్ల శేష వస్త్రాలను, ఏఈవో లక్ష్మణ్ రావు, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.




## మోకుదెబ్బ లో పల్లె గౌడ కుటుంబాల చేరిక

**పేద గౌడ కులస్తులకు అండగా మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు కోటగిరి అరుణ్ కుమార్ గౌడ్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 జనంసాక్షి:**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు కోటగిరి అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా గౌడ సంఘానికి అర్మూర్ మండలంలోని పల్లె గ్రామపంచాతికి చెందిన 15 గౌడ కుటుంబాలు జిల్లా గౌడ సంఘానికి రాజీనామా చేసి గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు కోటగిరి అరుణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘంలో చేరినట్లు తెలిపారు. ఎర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామంలో ఎఆఅ .39 గీత కార్మిక కుటుంబాలను మరియు 11 దళిత కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేయడం అన్యాయం అన్నారు. సాంఘిక బహిష్కరణకు గురు చేసిన వారి పైన వెంటనే చర్యలు తీసుకొని అరెస్టు చేసి కట్నంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా పోలీస్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మండలంలో కొంతమంది గౌడ కులస్తులు పేద గీత కార్మిక కుటుంబాలను వృత్తిని చేసుకోకుండా వేధింపులకు గురిచేస్తూ ఆర్థిక రాజకీయ అండదండలతో అణిచివేయడాన్ని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తీవ్రంగా ఖండిస్తూ పేద గౌడ గీత కార్మికులకు గౌడ కులస్తులకు అండగా మోకుదెబ్బ నిలుస్తుందని గౌడ కులస్తులందరికీ సమాన వాటాలు దక్కేవరకు పోరాడుతుందని పల్లె గ్రామ గౌడ కులస్తులకు మోకుదెబ్బ అండగా నిలుస్తుందని తెలియజేశారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బలమైన నిర్మాణాన్ని ఏర్పటుచేసి త్వరలోనే గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం జల్లాలో రాష్ట్ర నాయకులను తెప్పించి భారీ సభను ఏర్పాటు చేసి పేద గౌడ కులస్తుల పక్షాన నిలబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వేంపల్లి సరోజ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ చిన్నాగౌడ్, జిల్లా కార్యదర్శి వేంపల్లి సంతోష్ గౌడ్, జిల్లా నాయకులు బొడ్డు తిరుపతి గౌడ్, పల్లె గౌడ కులస్తులు భైరగోని సాయగౌడ్, బూరుగు రాజు గౌడ్, ఉదగామ్ బాలరాజ్ గౌడ్, రంగారి పోషగౌడ్, బొంగోని ఆంజనేయులు గౌడ్, ఉదగామ్ సత్యనారాయణ గౌడ్, ఏనుగంటి వివేక్ గౌడ్, భైరగోని సచిన్ గౌడ్, బొంగోని నవీన్ గౌడ్, ఏనుగంటి మహేష్ గౌడ్, భైరగోని సిరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## నిజామాబాదులో రోడ్డు ప్రమాద బాధితుల రక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు

**నిజామాబాదు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 జనం సాక్షి:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సేవ్ లైఫ్ ఫౌండేషన్ మరియు వెర్టిస్ ఫౌండేషన్ (న్యూఢిల్లీ) సహకారంతో పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సమన్వయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, ఆ సమయంలో అందించే వైద్యం ప్రాణాలను కాపాడుతుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. పోలీసులు, ఫైర్ సర్వీస్, 108 అంబులెన్స్, మరియు



ఆసుపత్రుల సిబ్బంది సమన్వయంతో పనిచేసి బాధితులను త్వరగా ఆసుపత్రికి చేర్చాలని సూచించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించడం, ఫైర్ సిబ్బంది వాహనాల్లో చిక్కుకున్న వారిని బయటకు తీయడం, 108 సిబ్బంది ప్రాథమిక వైద్యం అందించడం వంటి చర్యలు వేగంగా జరగాలని తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎన్. శుభం ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్య శాఖాధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### - లక్షలో ఒకరికి మాత్రమే కనిపించే అరుదైన మోకాలి సమస్య

### - డాక్టర్ కే శ్రీధర్.(డిసిహెచ్ఎస్)



**పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జీడీనగర్‌కు చెందిన గీతకు జన్మించిన శిశువులో పుట్టుకతో వచ్చే అరుదైన మోకాలి సమస్యను పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు గుర్తించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు.వైద్య పరిభాషలో ఈ సమస్యను "(కంజెనిటల్ నీ డిస్లొకేషన్) అని పిలుస్తారు. అంటే, శిశువు పుట్టుకతోనే మోకాలు సాధారణ దిశకు విరుద్ధంగా వెనక్కి వంగి ఉండే పరిస్థితి.ఇది సుమారు లక్ష మందిలో ఒకరికి మాత్రమే కనిపించే అరుదైన సమస్య.శిశువు జన్మించిన వెంటనే సమస్యను గుర్తించిన పిల్లల వైద్యులు, ఎముకలు--కీళ్ల వైద్యులను సంప్రదించారు. ఇరు విభాగాల వైద్యులు శిశువును పరీక్షించి, అవసరమైన చికిత్సను ప్రారంభించారు.డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో,పిల్లల వైద్య విభాగం, ఎముకలు-కీళ్ల వైద్య విభాగం సమన్వయంతో శిశువుకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలోనే విజయవంతంగా చికిత్స అందించారు.ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని వైద్యులు తెలిపారు.ఇలాంటి పుట్టుకతో వచ్చే సమస్యలను వీలైనంత త్వరగా గుర్తించి, సరైన చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని వైద్యులు తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో మోకాలి కదలికలు,నడకలో ఇబ్బందులు తలెత్తకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.అరుదైన సమస్యను సకాలంలో గుర్తించి,డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్ మార్గదర్శకత్వంలో రెండు వైద్య విభాగాలు సమన్వయంతో జిల్లా ఆసుపత్రిలోనే చికిత్స అందించడం విశేషం.

## అండర్ 13 సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థుల ఎంపిక



**పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :** గోదావరిఖని లో జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ సెలక్షన్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయగా అందులో గాయత్రి విద్యానికేతన్, పెద్దపల్లి విద్యార్థులు 8 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులను గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా రాణించాలని వారి భవిష్యత్తులో ఇలాంటి క్రీడలు మరెన్నో ఆడి రాష్ట్రానికి అలాగే జాతీయస్థాయిలో లో పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల అక్టోబర్ 16వ తేదీన హన్మకొండ లొ జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ దేవి అలాగే ప్రిన్సిపాల్ విజేందర్ పి ఈ టి అజయ్ మరియు మహేందర్ లు పాల్గొన్నారు.

## కరెంటు కోతలతో రోడ్డెక్కిన అన్నదాత.. - కాలిన మోటర్లతో నిరసన



**కోనరావుపేట (జనంసాక్షి):** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో విద్యుత్ కోతలు, లో వోల్టేజీ సమస్యతో విసిగిపోయిన రైతులు బుధవారం రోడ్డెక్కి నిరసన చేపట్టారు. వ్యవసాయానికి సరైన సమయంలో కరెంటు ఇవ్వకపోవడం, వచ్చిన కరెంటు కూడా లో వోల్టేజీతో వస్తుండటంతో మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాలిపోయిన వ్యవసాయ బోరు మోటారును సిరిసిల్ల - నిమ్మపల్లి ప్రధాన రహదారిపై అడ్డంగా ఉంచి రైతులు బైఠాయించారు. దీంతో రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా, రైతులు వారిని నిలదీసి కడిగి పారేశారు. "పంటలు నిలువునా ఎండిపోతున్నా పట్టించుకోరా? ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కు రోజు మార్చి రోజు కరెంటు ఇస్తే ఎలా? లో వోల్టేజీ కారణంగా రోజుకో మోటారు కాలిపోయి తీవ్రంగా నష్టపోతున్నాం" అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్య పైనుంచే ఉందంటే తమతో కలిసి రావాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే తేల్చుకుంటామని రైతులు హెచ్చరించారు. వెంటనే వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు రైతులతో మాట్లాడి, లో వోల్టేజీ సమస్యను, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



## మంచిరామి గ్రామాన్ని సందర్శించిన డీఎల్పీఓ దేవకి దేవి

### - పెన్షన్ యాప్ ను పరిశీలించిన డీఎల్పిఓ

**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామంలో జరుగుతున్న పెన్షన్ యాప్ ను బుధవారం డి ఎల్ పి ఓ దేవకి దేవి పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎల్పిఓ దేవకిదేవి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ యాప్ తీరును పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచరామి గ్రామానికి చెందిన పలువురు ప్రజలు గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో పలు సమస్యలను డిఎల్పిఓ దేవకిదేవి దృష్టికి తీసుకువెళ్లారు. డి ఎల్ పి ఓ దేవకిదేవి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో, సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి తో పాటు ఎంపీవో మౌనిక తదితరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### బాహ్య మూల్యాంకనం కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారిశారద



**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న 9వ తరగతి సమ్మేటివ్ 1 బాహ్య మూల్యాంకనం కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి శారద బుధవారం సందర్శించారు.మూల్యాంకన విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ మూల్యాంకన కార్యక్రమంలో ప్రతిరోజు 322 పరీక్ష పత్రాలను చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా విద్యాధికారితోపాటు పరీక్షల కమిషనర్ వి హనుమంతు,మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, క్యాంప్ ఆఫీసర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, 9 మంది మూల్యాంకకులు,సిఆర్పిలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో యువకుడి మృతి

### - మృతుడు వనపర్తి రాజకుమార్



**సుల్తానాబాద్,అక్టోబర్ 07 (జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీకి చెందిన వనపర్తి రాజకుమార్ (24), బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రాంతంలో, 11 కెవి కరెంట్ షాక్కుకు గురై మృతి చెందాడు. మృతుడు వనపర్తి రాజకుమార్ మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇంటికి నీళ్ల పడుతుండగా ప్రమాదవశాత్తు లెవెన్ కె.వి వైర్లు తాకి మృతి చెందినట్లు వార్డు కౌన్సిలర్ చింతల రాజు బంధువులు తెలిపారు. మృతుడు వనపర్తి రాజును సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టంకు తరలించి విచారణ చేపడుతున్నారు.కాగా కరెంటు అధికారుల నిర్లక్ష్యంతో రాజు మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థలం పరిశీలన



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 07, (జనంసాక్షి) :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థలం పరిశీలన... నయారా పెట్రోల్ స్టేషన్ ముందు...యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 200కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ స్థల ఎంపికలో భాగంగా హరిదాస్‌నగర్ ఊరగుట్టపై జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల ఏర్పాటుకు అనువైన స్థలంపై అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హరిదాస్‌నగర్ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్, తిప్పరవేణి రాజయ్య,, గుల్లపెల్లి శ్రీకాంత్, మద్దుల పద్మారెడ్డి, వంగ మధుకర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మంచిరామి గ్రామాన్ని సందర్శించిన డీఎల్పీఓ దేవకి దేవి

### - పెన్షన్ యాప్ ను పరిశీలించిన డీఎల్పిఓ

**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామంలో జరుగుతున్న పెన్షన్ యాప్ ను బుధవారం డి ఎల్ పి ఓ దేవకి దేవి పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎల్పిఓ దేవకిదేవి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ యాప్ తీరును పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచరామి గ్రామానికి చెందిన పలువురు ప్రజలు గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో పలు సమస్యలను డిఎల్పిఓ దేవకిదేవి దృష్టికి తీసుకువెళ్లారు. డి ఎల్ పి ఓ దేవకిదేవి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో, సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి తో పాటు ఎంపీవో మౌనిక తదితరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాహ్య మూల్యాంకనం కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారిశారద

**సుల్తానాబాద్,అక్టోబర్ 07(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న 9వ తరగతి సమ్మేటివ్ 1 బాహ్య మూల్యాంకనం కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి శారద బుధవారం సందర్శించారు.మూల్యాంకన విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ మూల్యాంకన కార్యక్రమంలో ప్రతిరోజు 322 పరీక్ష పత్రాలను చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా విద్యాధికారితోపాటు పరీక్షల కమిషనర్ వి హనుమంతు,మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, క్యాంప్ ఆఫీసర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, 9 మంది మూల్యాంకకులు,సిఆర్పిలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో యువకుడి మృతి

### - మృతుడు వనపర్తి రాజకుమార్

**సుల్తానాబాద్,అక్టోబర్ 07 (జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీకి చెందిన వనపర్తి రాజకుమార్ (24), బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రాంతంలో, 11 కెవి కరెంట్ షాక్కుకు గురై మృతి చెందాడు. మృతుడు వనపర్తి రాజకుమార్ మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇంటికి నీళ్ల పడుతుండగా ప్రమాదవశాత్తు లెవెన్ కె.వి వైర్లు తాకి మృతి చెందినట్లు వార్డు కౌన్సిలర్ చింతల రాజు బంధువులు తెలిపారు. మృతుడు వనపర్తి రాజును సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టంకు తరలించి విచారణ చేపడుతున్నారు.కాగా కరెంటు అధికారుల నిర్లక్ష్యంతో రాజు మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు.

## మద్నూర్‌లో వరుస ఇళ్ల చోరీ కేసులు ఛేదించిన పోలీసులు బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్

**ఇద్దరు నిందితుల అరెస్ట్.. 10 తులాల బంగారం, 50 తులాల వెండి స్వాధీనం..**






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రాత్రి జరిగిన వరుస ఇళ్ల చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి ఇద్దరిని అరెస్ట్ చేశారు. వారి నుంచి చోరీకి గురైన 10 తులాల బంగారు ఆభరణాలు, 50 తులాల వెండి ఆభరణాలు, రూ.1,100 నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కేసు వివరాలను వెల్లడించారు.

సెప్టెంబర్ 4న రాత్రి మద్నూర్ గ్రామంలోని ఒక ఇంటితో పాటు మేనూర్ గ్రామంలోని మూడు ఇళ్లలో దుండగులు చొరబడి బంగారం, వెండి, నగదును అపహరించారు. ఈ ఘటనలపై మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు చోరీలకు పాల్పడిన నిందితులను మహారాష్ట్రలోని బస్మత్ ప్రాంతానికి చెందిన గుండెవర్ కరణ్, శైలేష్ బాలు పవర్ అలియాస్ బాబా, రాహుల్ ఎల్లప్పగా గుర్తించారు. ఈ క్రమంలో మరోసారి చోరీ చేసేందుకు మద్నూర్ వైపు వస్తున్న గుండెవర్ కరణ్, శివ ఎల్లప్పలను మిర్జాపూర్ హనుమాన్ ఆలయం సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,100 నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో గతంలో చోరీ చేసిన బంగారం, వెండిని మహారాష్ట్రకు చెందిన మంగేష్, నౌషాద్, రైస్ అనే వ్యక్తులకు విక్రయించినట్లు నిందితులు వెల్లడించారు. వారి సమాచారంతో పోలీసులు ఆయా వ్యక్తుల వద్ద నుంచి చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసుల ఛేదనలో మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డితో పాటు కానిస్టేబుళ్లు విఠల్, విష్ణు, సీసీఎస్ కానిస్టేబుళ్లు గణపతి, రాజేందర్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్, రవి కీలకంగా వ్యవహరించారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అభినందించారు.

## బస్వాపూర్ మహిళా అదృశ్యం

**మహిళ ఆచూకీ కోసం పోలీసులు గాలింపు**



**భిక్కనూరు అక్టోబర్ 07 (జనం సాక్షి):** భిక్కనూరు మండలం బస్వపూర్ గ్రామానికి చెందిన కళ్ల లక్ష్మి (42) అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. వివరాలకు వెళితే అక్టోబర్ 6 ఉదయం సుమారు11గంటల సమయంలో పనిమీద బయటకు వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన లక్ష్మి తిరిగి ఇంటికి చేరుకోలేదు.దీంతో కుటుంబ సభ్యులు బంధువులు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.అదృశ్యమైన మహిళ కళ్ళ లక్ష్మి ఎత్తు సుమారు 5 అడుగులు,తెలుపు ఛాయతో ఉంటారని, మహిళ బీడీలు చేసే వృత్తి నిర్వహిస్తారని పోలీసులు తెలిపారు. మహిళా ఇంటి నుంచి వెళ్లే సమయంలో గోధుమ రంగు చీర, నారింజరంగు జాకెట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు,మహిళ లక్ష్మి ఆచూకీ తెలిసినవారు వెంటనే భిక్కనూరు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై అనిల్ తెలిపారు, అలాగే ఈ ఫోన్ నెంబర్ కు 8712686154, 8712666235 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు, మహిళా అదృశ్యంపై పోలీసులు వివరాలు సేకరిస్తూ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మహిళా ఆచూకీ కోసం కనుగొనడంలో ప్రజలు సహాయం చేయగలరు అని ఎస్ఐ అనిల్ తెలిపారు.

## 5 సంవత్సరాల లోపు చిన్నారుల ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో అక్టోబర్ 7, 8 తేదీల్లో ప్రత్యేక శిబిరం**



పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :
జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు సులభతరం చేసేందుకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ఆదేశాల మేరకు రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో రెండు రోజులపాటు ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.అక్టోబర్ 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిబిరం మొదటి రోజు బుధవారం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు, సంరక్షకులు శిబిరానికి హాజరై ఆధార్ నమోదు సేవలను వినియోగించుకున్నారు.

– రేపు కూడా శిబిరం కొనసాగింపు : 5 సంవత్సరాల లోపు చిన్నారుల ఆధార్ నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం అక్టోబర్ 8న కూడా కొనసాగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు. రామగుండం పరిధిలోని అర్హులైన చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఆధార్ నమోదు చేయించాలని సూచించారు.

– ఆధార్ నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రత్యేక శిబిరం : చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, భవిష్యత్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా మరియు ఇతర అవసరాలకు ఆధార్ సంబంధిత సేవలు అందుబాటులో ఉండేలా ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కావున 5 సంవత్సరాల లోపు చిన్నారుల తల్లిదండ్రులు అక్టోబర్ 8న రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్స్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద**



పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లాలోని సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో (11) పి.ఎం. శ్రీ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ప్రత్యేకావసరాల పిల్లల విద్యాబోధన కోసం తాత్కాలిక పద్ధతిన (ఐదు నెలల కాలానికి) గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్స్ నియామకానికి అర్హులైన, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సమగ్ర శిక్షా ఆధ్వర్యంలోని పి యం శ్రీ పాఠశాలల్లో పీఎం శ్రీ రామగుండం,జడ్.పి.హెచ్.ఎస్ కమాన్పూర్ ,జడ్.పి.హెచ్.ఎస్. అప్పన్న పేట్, జడ్.పి.హెచ్.ఎస్. పోత్కపల్లి, జడ్.పి.హెచ్.ఎస్. ఏ క్లాస్పూర్, టి.జి.డబ్ల్యు. ఆర్.ఇ.ఐ.ఎస్. మేడారం,టి.జి.డబ్ల్యు.ఆర్.ఇ.ఐ.ఎస్. మల్లాపూర్,టి.జి.ఎం.ఎస్. రామగుండం,టి.జి.ఎం.ఎస్. జూలపల్లి, టి.జి.ఎం.ఎస్. మల్యాల్ (శ్రీరాంపూర్), టి.జి.డబ్ల్యు.ఆర్.ఇ.ఐ.ఎస్. మంథనిల్లో ఖాళీగా ఉన్న ఈ పోస్టులకు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ నెల 10 లోపు ధృవపత్రాలు, దరఖాస్తులు సమర్పించాలని, ఈ నియామకం ద్వారా ఎంపికైన వారికి నెలకు రూ. 16,500/- గౌరవ వేతనంగా అందజేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాల కోసం సంబంధిత విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్‌లను సంప్రదించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖరీఫ్-2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- అదనపు కలెక్టర్ బి శ్రీరాములు**

**- ఖరీఫ్-2026 ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి,అక్టోబర్ 07(జనంసాక్షి) :**
ఖరీఫ్--2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని లిఅదనపు కలెక్టర్
బి శ్రీరాములు అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఖరీఫ్--2026 ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ,లి ధాన్యం నిల్వకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రణాళికను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు.మండలాల వారీగా పంట కోతల షెడ్యూల్‌కు అనుగుణంగా అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే సమయానికి రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా రైతులకు ముందుగానే సూచనలు అందించాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్నీ బ్యాగుల లభ్యతపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఏ కొనుగోలు కేంద్రంలోనూ అవసరమైన సామగ్రి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలు, పరికరాల వినియోగం తదితర అంశాలపై అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎస్‌డబ్ల్యూసీ రీజినల్ మేనేజర్, సంబంధిత శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ కాలమ్ చేర్చే వరకు కేంద్రంపై పోరాటం

**○ఓబీసీ అంశంపై మాట్లాడని రాజకీయ పార్టీలు బీసీ ద్రోహులుగా మిగిలిపోతాయి**

**○బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనంసాక్షి) జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓబీసీ కులాల జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా బీసీలు గత రెండు నెలలుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఓబీసీల జనాభా లెక్కలు వెల్లడైతే రాజకీయంగా నష్టం జరుగుతుందనే ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చకుండా కుట్ర చేస్తోందని నీల నాగరాజు ఆరోపించారు. ఓబీసీ కాలమ్ చేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందించడం, గెజిట్ నోటిఫికేషన్ల ప్రతులను చించివేయడం, రౌండ్ టేబుల్ సమావేశాలు, ధర్మ పోరాట దీక్షలు వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. బీసీల సమస్యపై రాజకీయ పార్టీలు, వాటి నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ కులగణనకు మద్దతుగా ఉద్యమ కార్యాచరణ చేపట్టని రాజకీయ పార్టీలు భవిష్యత్తులో బీసీ ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతాయని హెచ్చరించారు. దేశంలో అధిక సంఖ్యలో ఉన్న ఓబీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్న పార్టీలు ఈ నెల 8వ తేదీలోగా ఓబీసీ కాలమ్ అంశంపై తమ విధానపరమైన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని నీల నాగరాజు డిమాండ్ చేశారు. లేకపోతే ఢిల్లీలో జరిగే సమావేశంలో ఓబీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలను బహిరంగంగా ప్రకటించి, వాటికి వ్యతిరేకంగా రాజకీయ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాజేందర్‌తో పాటు సంతోష్, ప్రవీణ్, నర్సింలు, ప్రశాంత్, వినీత్, నితిన్, శ్రీకాంత్, మహేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా పిఏసిఎస్ లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని సేవలు అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

**బీబీపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

బీబీపేట ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. బీబీపేటలో వెటర్నరీ ఆస్పత్రి మంజూరు చేసినట్లు వెల్లడించారు. బిటీఎస్ నుంచి బీబీపేట వరకు రూ.19 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బీబీపేటలో రోడ్డు డివైడర్ల ఏర్పాటు, రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

**రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి**

నూతన చైర్మన్ సుతారి రమేష్‌తో పాటు పాలకవర్గ సభ్యులను అభినందించిన షబ్బీర్ అలీ.. రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయ భేదాలకు తావులేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ పిఏసిఎస్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సామగ్రి సకాలంలో అందేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ డీసీసీబీ/మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సహకార సంఘాల చైర్మన్లు, సర్పంచులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ యూనివర్సిటీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 జనం సాక్షి:**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య టి. యాదగిరి రావు మరియు రిజిస్ట్రార్ ఆచార్య యం. యాదగిరి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఆచార్య టి. యాదగిరి రావు మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే పండుగ కేవలం బతుకమ్మ పండుగ మాత్రమేనని ఇది తెలంగాణాలో మాత్రమే జరుపుకోవడం చాల గొప్ప విషయమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ముగ్గులతో ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సాంప్రదాయ పట్టు చీరలలో పాల్గొని వేడుకలకు మరింత శోభను తెచ్చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఐక్యతతో జరుపుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భీంగల్ పురపాలక సంఘం అభివృద్ధిని చేస్తాం

**చైర్ పర్సన్ బొదిరే నాగమణి స్వామి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 జనం సాక్షి:**

భీంగల్ పురపాలక సంఘం సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్మన్ బోధిరే నాగమణి స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాగమణి స్వామి మాట్లాడుతూ భీంగల్ పురపాలక సంఘ పరిధిలోని అన్ని గ్రామాలను తప్పక అభివృద్ధి చేస్తామని పట్టణ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ సమావేశములో కౌన్సిల్ సభ్యులందరు పలు అంశాలను ఏకగ్రీవముగా తీర్మానముచేయడం జరిగినదని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశములో వైస్ చైర్ పర్సన్ సంటి లతా నర్సయ్య, కౌన్సిలర్లు ఆరేపల్లి శ్రీజ, పర్స కుశలత, తోట సతీష్, గున్నాల బాలలక్ష్మి, బోదిరే లావణ్య, మహమ్మద్ అంజుమ్ అలీ, మమరి సందీప్, నీలం రవి, సంగ్యా నాయక్, మాలావత్ మల్లెల అనుపమ , మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు,వివిధ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.






# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

## 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలి..

## విద్యార్థులకు పోలీసుల అవగాహన..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (జనంసాక్షి)**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా పోలీసులు సూచించారు. సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శ్రీనిధి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డిని కలిసి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల సైబర్ మోసాలు, వాటి నుంచి రక్షించుకునే మార్గాలపై వివరించారు. ముఖ్యంగా పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇతరుల పేరుతో నకిలీ పరిచయాలు పెంచుకుని చేసే మోసాలు, రుణాలు ఇప్పిస్తామంటూ జరిగే ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఆకర్షణీయమైన ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మవద్దని పోలీసులు తెలిపారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఏటీఎం వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, అలాగే www.cybercrime. gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవడంతోపాటు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

# పొలాస సుధాకర్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్య

**ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**తెలంగాణ రక్షణ సేన సమితి జిల్లా అధ్యక్షుడు నవీన్ రెడ్డి**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 జనం సాక్షి:**

తెలంగాణ రక్షణ సేన సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు బుధవారం భీంగల్ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్న పొలాస సుధాకర్ కుటుంబాన్ని తెలంగాణ రక్షణ సేన సమితి అధ్యక్షుడు నవీన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుధాకర్ పోలీసుల వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలన నిండు ప్రాణం పోయిందని ముమ్మాటికి సుధాకర్ ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇల్లుల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని 25 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రక్షణ సేన సమితి బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేన సమితి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం - సికింద్రాబాద్ బస్సు నిలిపివేత: ప్రయాణికుల తీవ్ర అవస్థలు!

**గన్నేరువరం, అక్టోబర్ 07 (జనంసాక్షి):** గన్నేరువరం ఇటీవలే అత్యంత వైభవంగా ప్రారంభమైన కరీంనగర్ – గన్నేరువరం – బెజ్జంకి మీదుగా సికింద్రాబాద్ వెళ్లే తెలంగాణ ఆర్టీసీ బస్సు సర్వీసు ఇప్పుడు 'మూణ్నాళ్ల ముచ్చట'గా మారింది. ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు హడావుడిగా ప్రారంభించిన ఈ బస్సు సర్వీసు, ప్రారంభించిన కొద్ది రోజులకే నిలిచిపోవడంపై స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?గత రెండు మూడు రోజుల నుండి సికింద్రాబాద్ వెళ్లే ఈ బస్సు గన్నేరువరం, బెజ్జంకి రూట్‌లో రాకపోవడంతో నిత్యం హైదరాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూటులో ఉన్న గ్రామాల ప్రజలు బస్సు కోసం గంటల తరబడి బస్ స్టాండ్లలో నిరీక్షించి, చివరకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి అధిక ఛార్జీలు చెల్లించుకోవాల్సి వస్తోంది. ప్రజాప్రతినిధుల ప్రచారానికే పరిమితమా? ప్రాంతీయ అవసరాలను తీరుస్తుందని, గ్రామీణ ప్రాంతాల నుండి రాజధానికి నేరుగా రవాణా సౌకర్యం అందుతుందని భావించిన ప్రజలకు ఈ సర్వీసు నిలిచిపోవడం తీవ్ర నిరాశను మిగిల్చింది. ప్రజాప్రతినిధులు కేవలం రిబ్బన్ కటింగ్ వేడుకలకు, పబ్లిసిటీకే పరిమితమవుతున్నారని, ఆర్టీసీ అధికారులు మాత్రం ప్రారంభోత్సవాల తర్వాత బస్సుల నిర్వహణను పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ?వెంటనే పునరుద్ధరించాలి! ఏదైనా సాంకేతిక కారణాల వల్ల లేదా రూట్ సమస్యల వల్ల బస్సు నిలిపివేసారా? లేక శాశ్వతంగా రద్దు చేశారా? అని అధికారులు స్పష్టం చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిలిచిపోయిన కరీంనగర్ - సికింద్రాబాద్ బస్సు సర్వీసును యథావిధిగా నడిపించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. జనంసాక్షి రిపోర్టర్, కరీంనగర్ బస్టాండ్ ఆర్టీసీ అధికారులను వివరణ కోరగా మూడు నాలుగు రోజుల్లో బస్సు పున ప్రారంభం అవుతుందని తెలిపారు.






# వేతనాలు లేక అవస్థలు

## ప్రీ ప్రైమరీ అధ్యాపకులకు సర్పంచ్ చేయూత

**సిరికొండ, అక్టోబర్ 7 (జనంసాక్షి):** సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో రెండు నెలల క్రితం ప్రీ ప్రైమరీ స్కూల్ మంజూరైంది. చిన్నారులకు విద్యాబోధన అందించేందుకు స్థానికంగా అధ్యాపకులను నియమించినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి వారికి వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధ్యాపకుల పరిస్థితిని గుర్తించిన రావుట్ల గ్రామ సర్పంచ్ కొడిగెల రాజ్‌కుమార్ తన సొంత నిధుల నుంచి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న అధ్యాపకులకు తాత్కాలికంగా అండగా నిలిచేందుకు ఈ సాయం చేసినట్లు తెలిపారు.ప్రీ ప్రైమరీ స్కూల్‌లో పనిచేస్తున్న అధ్యాపకులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, డీఈఓ, ఎంఈఓతో పాటు సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వేతనాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సామాజిక బహిష్కరణలపై రాష్ట్ర బీ.సీ కమిషన్ కు ఫిర్యాదులు

## విజ్ఞాపనలు సమర్పించిన బాధితులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 జనం సాక్షి:** సామాజిక బహిష్కరణ ఉదంతాలపై తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలో సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, బాలలక్ష్మిలతో కూడిన బృందం బుధవారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బాధితులతో భేటీ అయ్యింది. ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న కమిషన్ ప్రతినిధులను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాంఘిక, కుల బహిష్కరణలకు గురైన బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కమిషన్ చైర్మన్, సభ్యులకు లిఖితపూర్వకంగా విజ్ఞాపనలు సమర్పించారు. బాధితులు నిర్భీతితో, స్వేచ్ఛగా వారి అభిప్రాయాలను వెల్లడించేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. దీంతో జిల్లాలోని ఆయా ప్రాంతాలలో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట కొనసాగుతున్న అరాచకాల గురించి, సామాజిక బహిష్కరణ ఘటనలను బాధితులు కమిషన్ కు ఏకరువు పెట్టారు. బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారు, ప్రజా సంఘాల ప్రతినిధులు సైతం హాజరై రాతపూర్వకంగా విజ్ఞాపనలు కమిషన్ కు అందిస్తూ, మౌఖికంగా కూడా తమ అభిప్రాయాలను వెల్లడించారు. సాంఘిక బహిష్కరణలపై ఫిర్యాదులు సమర్పించేందుకు హాజరైన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.



## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి: ఎంఈఓ

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 07 (జనంసాక్షి):** ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పెద్ద కొడప్గల్ విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని చావుని తాండ, బాబుల్గావ్, విఠల్వాడి తండా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల రికార్డులను వెంట వెంటనే నమోదు చేస్తూ భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పి గోపాల్ సింగ్ ఉన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

## సైబర్ మోసంలో డబ్బులు కోల్పోయిన వెంటనే 1930కు ఫోన్ చేయాలి: పోలీస్ కమిషనర్ వెల్లడి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 జనం సాక్షి:** నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలు, ముఖ్యంగా విద్యార్థినులు అప్రమత్తంగా ఉండేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా రోజురోజుకూ కొత్త రూపాల్లో జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అత్యాశ , భయం , అత్యవసర పరిస్థితులు , ఉద్యోగాల అవసరం వంటి అంశాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.ప్రధానంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ , డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ , సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ ఫ్రాడ్ , డీప్‌ఫేక్ ఫ్రాడ్ , పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్ , లోన్ ఫ్రాడ్ , ఆన్‌లైన్ షాపింగ్ ఫ్రాడ్ తదితర సైబర్ మోసాల తీరును విద్యార్థినులకు వివరించారు.ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ విషయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి నకిలీ యాప్‌లు , వాట్సాప్/టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా పెట్టుబడులు పెట్టించి భారీ మొత్తంలో డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే పెట్టుబడి లింకులు, యాప్‌లను నమ్మవద్దని సూచించారు.డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ లో పోలీస్ , సిబిఐ , ఏది , కస్టమ్స్ తదితర ప్రభుత్వ సంస్థల అధికారులుగా నకిలీ వీడియో కాల్స్ చేసి కేసుల్లో ఇరుక్కున్నారని భయపెట్టి డబ్బులు బదిలీ చేయించుకుంటారని తెలిపారు. ఏ ప్రభుత్వ సంస్థ కూడా వీడియో కాల్ ద్వారా 'డిజిటల్ అరెస్ట్' చేసి డబ్బులు చెల్లించాలని ఆదేశించదని స్పష్టం చేశారు.సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ , డీప్‌ఫేక్ మోసాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తుల ఫోటోలు , వీడియోలు , పేర్లను దుర్వినియోగం చేసి నకిలీ ఖాతాలు సృష్టించడం , ంఎ సాంకేతికతను ఉపయోగించి మార్ఫింగ్ / డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడం ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.పార్ట్‌టైమ్ జాబ్ , లోన్ , ఆన్‌లైన్ షాపింగ్ పేరుతో జరిగే మోసాల పట్ల కూడా జాగ్రత్త వహించాలని తెలిపారు. తెలియని వ్యక్తులకు ాఖలు , ఖఎెలు , అఎలు , పాస్‌వర్డ్‌లు , బ్యాంక్ వివరాలు , వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు.

**డబ్బులు పోయిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో 1930కు సమాచారం ఇవ్వాలి**

సైబర్ మోసంలో డబ్బులు కోల్పోయినట్లయితే బాధితులు భయపడకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే స్పందించే సమయం అత్యంత కీలకమని , ప్రారంభ దశలో ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా https://cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా సైబర్ నేరంపై ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరం జరిగినప్పుడు ఆలస్యం చేయకుండా బ్యాంకు/సంబంధిత ఆర్థిక సంస్థలకు కూడా సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థినులు తాము సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించడంతో పాటు , తమ కుటుంబ సభ్యులు , స్నేహితులు మరియు పరిచయస్తులకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు , సురక్షితమైన డిజిటల్ వినియోగం, వ్యక్తిగత సమాచార రక్షణ , ఆన్‌లైన్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్, కాకతీయ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ రజనీకాంత్ ,నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిఐ శ్రీముఖి, పాష, మాక్లూర్ ఎస్సై అనిల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్-ఎఎ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో వరుస ద్విచక్ర వాహనాల చోరీ కేసుల ఛేదన

## ○ నలుగురు నిందితుల అరెస్ట్

## ○19 ద్విచక్ర వాహనాల స్వాధీనం

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 7 ( జనంసాక్షి ) :** కరీంనగర్ నగరంలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల చోరీ కేసులపై కరీంనగర్-ఎఎ టౌన్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పద్మానగర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదం గా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఎ -1 పింగిలి విజేందర్ రెడ్డి (33) మరియు ఎ -2 కాదరి స్వామి (27 ) (ఇద్దరూ నస్తులాపూర్ గ్రామానికి చెందినవారు) లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.

**విచారణ వివరాలు:**

ఎ -1 గత కొంతకాలంగా కరీంనగర్, ఎల్ఎండి , వేములవాడ తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల తాళాలు పగులగొట్టి/ఫాల్స్ కీ ఉపయోగించి (39 వాహనాలు) చోరీ చేసి, వాటిని ఎ -2 కు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.

ఎ -2 చోరీ వాహనాలని తెలిసినప్పటికీ వాటిని కొనుగోలు చేసి, కొన్నింటిని స్క్రాప్‌గా విక్రయించడంతో పాటు మరికొన్ని వాహనాలను ఇతర స్క్రాప్ వ్యాపారులకు విక్రయించినట్లు విచారణలో తెలిసింది.

**చేసుకున్న వాహనాలు:**

ఎ -1 ఇచ్చిన సమాచారం మేరకు అతని ఆధీనంలో ఉన్న 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఎ -2 వద్ద ఉన్న 05 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఎ -2 ఇచ్చిన సమాచారం ప్రకారం స్క్రాప్ వ్యాపారులైన ఎ -3 షేక్ ముబీన్ హుస్సేన్ (33) ఎ -4 సయ్యద్ అబ్దుల్ హమీద్ (38) ల వద్ద నుండి చెరో 02 ద్విచక్ర వాహనాలను (మొత్తం 4) స్వాధీనం చేసుకున్నారు.

ప్రాథమిక దర్యాప్తులో నిందితులు కరీంనగర్-ఎఎ టౌన్, కరీంనగర్-ఎ టౌన్, కరీంనగర్-ఎఎఎ టౌన్, ఎల్ఎండి మరియు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన పలు ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు తేలింది.

**పోలీసుల సూచన:**

వాహన యజమానులు తమ వాహనాలను భద్రంగా పార్క్ చేసి, తాళాలు వేసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# రాష్ట్ర స్థాయి యస్.జి.ఎఫ్.ఐ జూడో పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 07 (జనంసాక్షి) :**

తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు.ఇటీవల కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి జూడో పోటీలలో 10 వ తరగతికి చెందిన ఎ. శష్విత్ రెడ్డి (81 కేజి) , వి. కుషాల్(90+ కేజి) లు బాలుర అండర్-17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటిస్థానం సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావుతో పాటు డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, కె. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రబీంద్రపాత్రో , వ్యాయామ ఉపాధ్యాయులు యస్. రాజు, గోలి. సుధాకర్ లు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 అడ్వాన్స్ ఇవ్వాలి

### కాంట్రాక్టర్లకు 10 శాతం మార్జిన్ కల్పించాలని సింగరేణి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



**రామగిరి జనంసాక్షి :** దసరా పండుగను పురస్కరించుకుని సింగరేణి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500 చొప్పున అడ్వాన్స్ చెల్లించాలని సింగరేణి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు సంస్థ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. గత రెండేళ్లుగా దసరా సందర్భంగా కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులకు రూ. 5,500 చొప్పున అడ్వాన్స్ చెల్లిస్తున్న విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. అయితే ఈ మొత్తాన్ని కార్మికులకు చెల్లించే సమయంలో కాంట్రాక్టర్లకు 10 శాతం కాంట్రాక్ట్ వర్క్ మార్జిన్/ప్రాఫిట్ కల్పించడం లేదని అసోసియేషన్ పేర్కొంది. దీనివల్ల కాంట్రాక్టర్లపై అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపింది. కార్మికులకు చెల్లించే మొత్తానికి సంబంధించి ఇన్‌కమ్ ట్యాక్స్ తదితర పన్నులు, ఇతర ఆర్థిక భారాలు కూడా కాంట్రాక్టర్లపై పడుతున్నాయని, అందువల్ల రూ. 5,500 అడ్వాన్స్‌తో పాటు నిబంధనల ప్రకారం 10 శాతం మార్జిన్/ప్రాఫిట్‌ను కాంట్రాక్టర్లకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. దసరా పండుగకు ముందుగానే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకుని కాంట్రాక్టర్లు, కార్మికులకు న్యాయం చేయాలని అసోసియేషన్ కోరింది.

# మంత్రి శ్రీధర్ బాబు పరామర్శలు

**మంథని, అక్టోబర్ 07, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం లోని గోదావరి గౌతమేశ్వరి ఆలయం దగ్గరలో గల గట్టు సుశీల, పెంజూరు కట్ట కి చెందిన మున్నూరి ఆనంద దేవి, నడివిధి లో లక్ష్మీనారాయణ ఆలయం దగ్గరలో గల చొప్పకట్ల శంకర్ రావు, ఉస్మాన్పుర కి చెందిన ఎం.డి వలి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, కాళేశ్వరం టెంపుల్ చైర్మన్ మోహన్ శర్మ, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల వెనుకబాటుతనానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లే కారణం

### బీఎస్పీ నేత కట్కూరి శంకర్



**రుద్రాంగి, అక్టోబర్ 7 (జనం సాక్షి)** భారతదేశంలో మెజారిటీ ప్రజలైన బీసీల వెనుకబాటుతనానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే కారణమని బీఎస్పీ నాయకులు ఆరోపించారు. రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ 20వ వర్ధంతి సందర్భంగా అదిలాబాద్ లో జరగనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభ గోడ పత్రికను స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గం నుంచి అదిలాబాద్ లో జరిగే వర్ధంతి సభకు వేలాదిగా తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. రాజ్యాంగం అమలైనప్పటి నుండి 43 ఏండ్ల పాటు బీసీలకు ఏ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేసిన మనువాద పార్టీలే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు అని విమర్శించారు. మాన్యవర్ కాన్షీరామ్ పోరాటం వల్లనే మండల్ కమిషన్ అమలు అయ్యిందని, తద్వారా బీసీలకు రిజర్వేషన్లు దక్కాయని అన్నారు. రాజకీయాల్లో సమాన అవకాశాలు ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారని అన్నారు. అందుకే మాన్యశ్రీ కాన్షీరామ్ గారు బీఎస్పీని పెట్టి జనాభా ప్రాతిపదికన టికెట్లు ఇచ్చారని తెలిపారు. కనీసం పంచాయతీకి కూడా ఎన్నిక కానీ బీసీలను చట్టసభలకు పంపిన గొప్ప నాయకుడు కాన్షీరామ్ అని కొనియాడారు. ఈ జిల్లాలో అన్ని పార్టీలు బీసీలకు, చేనేతలకు అన్యాయం చేస్తున్నాయని, దాని వల్లే వారు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీసీలను చట్టసభల్లోకి పంపాలనే లక్ష్యంతో బీఎస్పీ పని చేస్తుందని, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను రాజకీయంగా సమాధి చేయాలని పిలుపునిచ్చారు. నెరెల్ల దళితులకు కేటీఆర్ అన్యాయం చేస్తే, కాంగ్రెస్, బీజేపీలు వారిని రాజకీయంగా వాడుకొని అధికారంలోకి వచ్చాక కూడా వారికి న్యాయం చేయలేదని అన్నారు. బీఎస్పీ ద్వారానే సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

# బోయినిపల్లికి మినీ స్టేడియం మంజూరు

### రూ.12 కోట్లతో నిర్మాణానికి అనుమతులు.. సంబరాల్లో యువత

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**బోయినిపల్లి, అక్టోబర్ (జనం సాక్షి)**

బోయినిపల్లి మండల కేంద్రానికి మినీ స్టేడియం మంజూరు కావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రూ. 12 కోట్ల వ్యయంతో స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై యువత, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నిధుల మంజూరుకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు యువకులు డప్పు చప్పుళ్లు, డీజే మోతలు, ఉత్సాహభరిత నినాదాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఒగ్గుడోలు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే ప్రత్యేక చొరవ తీసుకుని మినీ స్టేడియం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. స్టేడియం అందుబాటులోకి వస్తే స్థానిక క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. మినీ స్టేడియం మంజూరు బోయినిపల్లి మండల అభివృద్ధిలో మరో కీలక అడుగు అని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు

**ముస్తాబాద్ అక్టోబర్ 07 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో బుధవారం జిల్లా కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దుద్దెడ భాను ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్నం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల రాజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు ప్రజాస్వామ్య పై దాడి చేసినట్టే దేశం కోసం ప్రజల కోసం రాజ్యాంగం కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం బిజెపి ప్రభుత్వం నియంతృత్వానికి నిదర్శనం . మోడీ ప్రభుత్వం భయపడుతుంది భయపడుతుంది. రాహుల్ గాంధీ గారి ప్రజాదరణ చూసి వనికి పోతుంది అందుకే పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టు చేస్తుంది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని



డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఓట్ చోరీ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ జిల్లా నెంబర్ సంగీతం శ్రీనాథ్, రంజాన్ నరేష్, మిరుదోడ్డీ భాను, జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ ఉప్ప దామోదర్, నామపూర్ సర్పంచ్ మాదాస్ అనిల్, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, మాజీ సర్పంచి ఓరగంటి తిరుపతి, మాజీ పిఎస్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, వేముల సత్యం గౌడ్, దేవరాజు గోవర్ధన్, గురు బాబు, బండి శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ యూత్ నాయకులు పాల్గొన్నారు

# 47 మందికి రూ.21.09 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**గన్నేరువరం, అక్టోబర్ 07 (జనంసాక్షి):** గన్నేరువరం మండలానికి సంబంధించి 27వ విడతలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని ఖాసీంపేట గ్రామ రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.21.09 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ఈ సాయం కుటుంబాలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.



**వీవో భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన అపూర్వ మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని (వీవో భవనం) ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం భవనాన్ని పరిశీలించిన ఆయన గ్రామీణ మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే**

గన్నేరువరం మండలం ఖాసీంపేటలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. అనంతరం ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసు కుంటామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్,ఇన్‌చార్జి ఎంపీడీవో వేమల సురేందర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల విద్యాధికారి రామయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కర్నే చంద్రయ్య, ఉప సర్పంచ్ సందవేణి ఐలయ్య, జిల్లా అధికార ప్రతినిధి అలవాల కోటి,పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణ చారి, నాయకులు బద్దం సంపత్ రెడ్డి, జేరిపోతుల మహేందర్, లింగంపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**గన్నేరువరంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం -**

**కార్యకర్తలే పార్టీకి బలం: ఎమ్మెల్యే కవ్వంపల్లి**

గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ...పార్టీ కార్యకర్తలను బలోపేతం చేయడానికి "కాంగ్రెస్ పార్టీకి పునాది గ్రామస్థాయి కార్యకర్తలే. ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరాలంటే యువత, మహిళలు, ఎస్సీ సెల్ నాయకులు అందరూ కలిసి పనిచేయాలి. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుంది. నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ తమ గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలంటే ఇప్పటి నుండే క్షేత్రస్థాయిలో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో గ్రామశాఖ, యూత్ కాంగ్రెస్, కవ్వంపల్లి యువసేన, మహిళా మరియు ఎస్సీ సెల్ నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కటకం తిరుపతి, మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్, ఖాసీంపేట సర్పంచ్ కర్నే చంద్రయ్య,చొక్కారావు పల్లె సర్పంచ్ అరికాంతం గోపాల్ రెడ్డి, చాకలివాని పల్లె సర్పంచ్ రేపాక బానవ్వ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి అలువాల కోటి,ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ ముల్కల మల్లేశం, మండల మహిళా అధ్యక్షురాలు జెల్లా రాజేశ్వరి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మతంగి అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణాచారి,గన్నేరువరం గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, చాకలివానిపల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు కూన చంద్రశేఖర్,సీనియర్ నాయకులు మార్గం మల్లేశం,లింగంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండి కూటమి ఎంపీల అరెస్టు అప్రజాస్వామికం

**- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి**

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు**

**హుజురాబాద్, అక్టోబర్ 7 (జనంసాక్షి ):** ఓటరు జాబితాల సవరణ పేరుతో దేశంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే పరిస్థితులు నెలకొంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు అన్నారు. ఓటర్ల హక్కులపై ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్ తో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామి కమని ఆయన తీవ్రంగా ఖండించారు. బుధవారం సందమల్ల బాబు మీడియాతో మాట్లాడుతూ... ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం.ఆ ఓటు హక్కుకు సంబంధించిన అనుమానాలు, సందేహా లపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదని బాబు అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సంఘం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని ఆయన అన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమగ్రంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "దేశ ప్రజాస్వామ్యా నికి ఎన్నికల సంఘం ఒక కాపలాదారు. కానీ అదే వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తే పరిస్థితి రావడం ఆందోళనకరం.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు.ఈ ఆరోపణలపై ఆయన ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు.జ్ఞానేష్ కుమార్ సిఈసి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోరాటం చేయడం లేదని బాబు అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, ఆ హక్కును అణచివేసేందుకు అరెస్టులు, నిర్బంధాలను ఉపయోగించడం సరైన విధానం కాదని బాబు అన్నారు. "రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయలేరు.దేశ ప్రజల గొంతుకను కూడా అణచివేయ లేరని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయలేరు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని



సందమల్ల బాబు డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల సవరణ నుంచి ఎన్నికల ఫలితాల వరకు ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. "దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఓటు హక్కు బలంగా ఉండాలి. ఓటు హక్కు బలంగా ఉండాలంటే ఓటరు జాబితాలు పారదర్శకంగా ఉండాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండాలి.ఈ మూడు అంశాల్లో ఎక్కడైనా అనుమానం తలెత్తితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది.అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుంది" అని సందమల్ల బాబు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# దేవాలయాల్లో చోరీ

**ఇల్లంతకుంట, అక్టోబర్ 7 (జనంసాక్షి):** ముస్కానిపేట గ్రామంలోని రెండు దేవాలయాల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇల్లంతకుంట ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.ఫిర్యాది పెరంబదూరు సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే.. ముస్కానిపేట గ్రామానికి చెందిన ఓరుగంటి కరుణాకర్ ఫోన్ చేసి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ తాళం పగులగొట్టి ఉందని సమాచారం అందించడంతో సత్యనారాయణ అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆలయంలోని హుండీ తాళం పగులగొట్టి సుమారు రూ.3,000 నగదు అపహరించినట్లు గుర్తించారు.అదేవిధంగా ఎల్లమ్మ ఆలయ తాళం కూడా పగులగొట్టి అమ్మవారి మెడలోని రోల్డ్ గోల్డ్ పుస్తె, రెండు వెండి కళ్లు, వెండి మట్టే, హుండీలోని నగదును అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. చోరీకి గురైన వస్తువులు, నగదు మొత్తం విలువ సుమారు రూ.5,000 ఉంటుందని తెలిపారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.




## బోధన్ కేంద్రీయ విద్యాలయంలో..

## రాజ్యాంగ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**బోధన్,అక్టోబర్ 07 (జనంసాక్షి) :** చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్, బోధన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై బుధవారం బోధన్ పట్టణంలోని కేంద్రియ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి దేవోల్లా శంకర్ గారు ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు భారత రాజ్యాంగం, రాజ్యాంగ విలువలు, పౌరుల హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ శంకర్ గారు మాట్లాడుతూ, అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, భారత రాజ్యాంగం దేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించిందని, ప్రతి విద్యార్థి రాజ్యాంగాన్ని, తమ హక్కులను మరియు విధులను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. యువతలో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌర సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వీరేందర్ సింగ్ గారు, సురేష్ ఇనని గారు, పెర్కా వెంకటేష్ తదితరులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.కేంద్రియ విద్యాలయ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే రాజ్యాంగ విలువలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించా లనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.రాజ్యాంగ ప్రతులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుకి అందచేశారు.

## ఆర్టీసీ ఎన్నికల్లో మహా కూటమిని గెలిపించాలి

**బోధన్ డిపోలో మహా కూటమి ఎన్నికల ప్రచారం**

**బోధన్, అక్టోబర్ 7 ( జనంసాక్షి ) :** ఈనెల 9వ తేదీన జరగనున్న ఆర్టీసీ ఎన్నికల సందర్భంగా మహా కూటమి అయిన ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు బుధవారం బోధన్ డిపోలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా కూటమి నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీ ఎన్నికల్లో మహా కూటమిని గెలిపిస్తే ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మికుల ఉద్యోగ భద్రత వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై పోరాడి, కార్మికుల హక్కులను సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తుకు అవసరమైన ప్రభుత్వ విలీనం మరియు ఉద్యోగ భద్రత అనే రెండు ప్రధాన అంశాలను మహా కూటమి ద్వారానే సాధించగలమని నాయకులు పేర్కొన్నారు. కావున కార్మికులందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, ఐక్యంగా నిలిచి ఆర్టీసీ ఎన్నికల్లో మహా కూటమిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సంజీవ్ రెడ్డి, యాదగిరి, మోహన్, ప్రభాకర్, బి.ఎ. రాణి, కమల, విసి. కళ, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి వర్క్‌షాప్

**గంభీరావుపేట, అక్టోబర్ 7 (జనంసాక్షి):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్హతలతో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అన్నారు. గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "సాఫ్ట్ స్కిల్స్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ ఎంప్లాయబిలిటీ" అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. అకడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా కెరీర్ గైడెన్స్ సెల్, ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో సతవాహన విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సహకారంతో కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగ సాధనతో పాటు కెరీర్ అభివృద్ధికి కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ ఎంతో కీలకమన్నారు. విషయ నిపుణులు డాక్టర్ ఈ. మనోహర్ కమ్యూనికేషన్ స్కిల్స్, డాక్టర్ ఎం. మనోజ్ కుమార్ సాఫ్ట్ స్కిల్స్ ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యాక్టివ్ లిజనింగ్, టీమ్ వర్క్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, టైమ్ మేనేజ్‌మెంట్, గోల్ సెట్టింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై వివరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జె. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ




విద్యార్థులు వర్క్‌షాప్‌లో నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కన్వీనర్ డాక్టర్ వై. అంజనేయులు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి సాఫ్ట్ స్కిల్స్ అవసరమన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయగా, నిపుణులు డాక్టర్ ఈ. మనోహర్, డాక్టర్ ఎం. మనోజ్ కుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటు చేయాలి

## రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**గంభీరావుపేట, అక్టోబర్ 7 (జనం సాక్షి):** గంభీరావుపేట?లింగన్నపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటు చేసి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరుతూ గంభీరావుపేట గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం రెండో రోజుకు చేరింది.



మానేరు వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు మూడేళ్లుగా ముందుకు సాగడం లేదని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ మానేరు మత్తడి దూకడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు.

దీంతో గంభీరావుపేట?లింగన్నపేట మధ్య ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తాత్కాలిక మట్టి రోడ్డు పనులు చేపట్టి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిరిపురం రవి, చేపూరి ప్రభాకర్, రాగిశెట్టి నారాయణ, పార్థసారధి శర్మ, అబ్దుల్ మజాహర్, జెల్ల బుధయ్య, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా

## ఇండియా కూటమి ఎంపీల అరెస్టు అప్రజాస్వామికం

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 07 (జనంసాక్షి) :** ఓటరు జాబితాల సవరణ పేరుతో దేశంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే పరిస్థితులు నెలకొంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు.



ఓటర్ల హక్కుల పై ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్ తో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన తీవ్రంగా ఖండించారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం. ఆ ఓటు హక్కుకు సంబంధించిన అనుమానాలు, సందేహాలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదుని రాజేందర్ రావు అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సంఘం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని ఆయన అన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమగ్రంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం ఒక కాపలాదారు. కానీ అదే వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తే పరిస్థితి రావడం ఆందోళనకరం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆయన ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ సిఈసి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోరాటం చేయడం లేదని రాజేందర్ రావు అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, ఆ హక్కును అణచివేసేందుకు అరెస్టులు, నిర్బంధాలను ఉపయోగించడం సరైన విధానం కాదని రాజేందర్ రావు అన్నారు. "రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయలేరు. దేశ ప్రజల గొంతుకను అణచివేయ లేరని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఏడవ రోజుకు చేరిన రోడ్డు విస్తరణ బాధితుల రిలే నిరాహార దీక్ష

- ○రహదారి ప్లాన్ మార్చాలి లేదా బైపాస్ రోడ్డు నిర్మించాలి,బాధితుల డిమాండ్
- ○పట్టించుకోకుంటే ప్రభుత్వానికి తగిన మూల్యం తప్పదు బాధితుల హెచ్చరిక

**చిగురుమామిడి అక్టోబర్ 07(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు చేపట్టిన నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులను వ్యతిరేకిస్తూ చిగురుమామిడి మండల కేంద్రంలో నివాస గృహాల బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారంతో ఏడవ రోజుకు చేరుకుంది. బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తామని చెబుతూనే, తమను నడిరోడ్డు మీద నిలబెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిగురుమామిడిలో రోడ్డు విస్తరణలో 311 ఇళ్లను కోల్పోతున్నామని ఆవేదన చెందారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్నవారంతా పూర్తిగా నిరుపేదలేనని వారు వివరించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బాధితుల పక్షాన ఆలోచించాలన్నారు. లేని పక్షంలో 3 రెట్లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల క్షేమం కోసం రహదారి ప్రణాళికను మర్చి, ప్రభుత్వం తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకోకుంటే రానున్న కాలంలో పార్టీ తగిన మూల్యం



చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలో కాటం నరసయ్య, తెరాల సత్యనారాయణ, గూడెం లక్ష్మి, కోనేటి వెంకటేశం, పతంగి బాలరాజు, సూరం ప్రతాప్ రెడ్డి, చిట్టుమల్ల చిన్న రవీందర్, సింగాపురం బాలరాజు, దాసరి వేణు, గుగ్గిళ్ళ వేణు, బుర్ర కనకయ్య, చిట్టి మల్ల లక్ష్మి, ఫోటు రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యోగా పోటీల్లో తెలంగాణ క్రీడాకారుల సత్తా

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 07, ( జనంసాక్షి)** జైపూర్‌లో ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు జరిగిన 51వ జాతీయస్థాయి సబ్‌జూనియర్, జూనియర్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. మేడ్చల్ జిల్లాకు చెందిన కట్టెకోల భవజ్ఞ 12?14 బాలికల విభాగంలో కాంస్య పతకం సాధించారు. రెండు దశాబ్దాల తర్వాత జూనియర్ విభాగంలో తెలంగాణకు తొలిసారి పతకం లభించడం విశేషమని రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎన్. వాసవి 8?10 బాలికల విభాగంలో ఐదో స్థానం, కరీంనగర్‌కు చెందిన క్రీడాకారుడు 14?16 బాలుర విభాగంలో ఐదో స్థానం సాధించారు. కాంస్య పతకం సాధించిన భవజ్ఞకు ఫెడరేషన్ తరఫున చైర్మన్ అశోక్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి అభినవ్ జోషి, సీఈవో ఇందు అగర్వాల్ చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. విజేతలకు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు జాల మనోహర్ కుమార్, రాష్ట్ర యోగా సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తదితరులు అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో రిఫరీలుగా విధులు నిర్వహించిన తెలంగాణ ప్రతినిధులను కూడా అభినందించారు.



తిరుగు ప్రయాణంలో క్రీడాకారులకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీ జ్యోతి కుమార్ సాతిజ ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రత కల్పించారు. క్రీడాకారులను వారు వెళ్లాల్సిన రైల్లో సురక్షితంగా ఎక్కించే వరకు సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. రైల్లోనూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎఫ్ సిబ్బందికి యోగా సంఘం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కార్మికుల సీఎంపీఎఫ్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

○ సీఎంపీఎఫ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన ఏఐటియుసి..
○ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేసిన సీతారామయ్య..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గోదావరిఖని ఐ.బి. కాలనీలో ఉన్న సీఎంపీఎఫ్ ఆఫీస్ ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కమిషనర్ గోవర్ధన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ధర్నా అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో శాశ్వత కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు మరియు రిటైర్డ్ కార్మికులకు సిఎంపిఎఫ్ కు చెందిన పెండింగ్ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత కొన్ని నెలలుగా అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత కార్మికులు, ఉద్యోగులకు గత రెండు సంవత్సరాలుగా (2024-25 ఉ 2025-26) రెగ్యులర్ గా ఇవ్వాల్సిన సీఎంపీఎఫ్ స్లిప్పులు ఇవ్వడం లేదని ఆరోపించారు. స్లిప్పులు ఇవ్వకపోవడం వల్ల తమ సీఎంపీఎఫ్ నిల్వలు ఎంతో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే స్లిప్పులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా శాశ్వత కార్మికులు, ఉద్యోగులు వివిధ అవసరాల కోసం పలు రకాల లోన్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నా, గత కొన్ని నెలలుగా పరిష్కారం కాకపోవడంతో డబ్బులు సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా గత రెండు సంవత్సరాలుగా (2024-25 ఉ 2025-26) సీఎంపీఎఫ్ స్లిప్పులు ఇవ్వకపోవడంతో వారు తమ నిల్వలు తెలియని పరిస్థితిలో ఉన్నారని, వెంటనే వారికి స్లిప్పులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన కార్మికులకు గత కొన్ని నెలలుగా పెన్షన్ మంజూరు కాకపోవడంతో వారు అవస్థలు పడుతున్నారని, పెన్షన్ దారులు వివిధ కారణాల వల్ల మరణిస్తే, అర్హులైన వారి కుటుంబ సభ్యులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడిచినా మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే స్పందించి రిటైర్డ్ కార్మికులకు మరియు మరణించిన వారి కుటుంబ సభ్యులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా సీఎంపీఎఫ్ వారు ఏర్పాటు చేసిన సీ-కేర్ యాప్ సరిగా పని చేయడం లేదని, అప్ డేట్స్ కాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది కార్మికులకు దాన్ని చూసే విధానం సరిగా తెలియక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా రిటైర్డ్ కార్మికులకు, ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు ఇవ్వకపోవడం వల్ల వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ఆర్.పి.పి.ఓ కాపీలు లేకపోవడం వల్ల పెన్షన్ల మంజూరులో ఆలస్యం జరిగి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇప్పటికైనా కమిషనర్ మరియు సీఎంపీఎఫ్ అధికారులు స్పందించి కార్మికుల సీఎంపీఎఫ్ సమస్యలను పెండింగ్ లో పెట్టకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, కేంద్ర కార్యదర్శులు కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, బ్రాంచి కార్యదర్శులు బాజిసైద, తిరుపతి, కొట్టే కిషన్ రావు, అక్బర్ అలీ, రంగు శ్రీను, గందం సాంబశివరావు, ఎం.ఆర్.సి. రెడ్డి, బుర్ర తిరుపతి, ఎం.ఎ.గౌస్ తో పాటు శ్రీరాంపూర్, గోలేటి, రామగుండం రీజియన్ కు చెందిన ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు మైన్స్ సేఫ్టీ కమిటీ సభ్యులు మరియు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్రదాత రాజేందర్ సంస్మరణ సభ

**కమాన్ పూర్, అక్టోబర్ 7, (జనంసాక్షి) :** సదాశియ ఫౌండేషన్, కమన్పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన సింగరేణి ఉద్యోగి వేముల రాజేందర్ (53) నేత్రదానం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. వారి సంస్మరణ సభ ఈ రోజు సంస్మరణ సభ కమాన్‌పూర్ మండలం రొంపికుంటలోని వారి స్వగృహం లో కమాన్పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ నిర్వహణలో జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నిర్వహించారు మొదటగా నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించి వచ్చిన బంధుమిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించి పుట్టెడు దుఃఖంలో కూడా ఇద్దరికీ చూపును ఇవ్వడానికి కార్నియాలు దానం చేయడానికి ముందుకు వచ్చిన తల్లి నర్సమ్మ, భార్య సత్తెమ్మ, కుమార్తె ప్రవలిక, సోదరుడు వేముల కనుకయ్య, వదిన రాజేశ్వరిలకు పాదాభివందనం తెలిపి వారికీ అభినందన జ్ఞాపిక అందజేశారు. ఇద్దరి జీవితాలలో వెలుగులు నింపిన కుటుంబం ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి బిస్మచారి, ప్రచార కార్యదర్శి వాసు,గౌరవ అధ్యక్షుడు, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్ కోశాధికారి డా విజయ్ కుమార్ రొంపికుంట సధాశయ బాధ్యులు శ్యామ్ సుందర్, బాణయ్య, కుచన మల్లయ్య తదితరులు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.






# బొమ్మెన గ్రామ ముద్దు బిడ్డ అక్కెల క్రిష్ణవేణికి డాక్టరేట్

కథలాపూర్ అక్టోబర్ 7(జనంసాక్షి ) కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన అక్కెల క్రిష్ణవేణి డాక్టరేట్ సాధించి గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచారు. హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. క్రిష్ణవేణి "ఏ ట్రాన్స్ఫార్మర్ లేస్స్ హై - గైన్ బూస్ట్ కన్వెర్టర్ విత్ లో వొల్టెజ్ స్ట్రెస్ మరియు మినిమం కాంపొనెంట్ కౌంట్ ఫర్ పీవీ అప్లికేషన్స్ " అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ, హైదరాబాద్ కు చెందిన ప్రొఫెసర్ రాజేందర్ బోయిని×పరిశోధనా మార్గదర్శకులుగా వ్యవహరించారు. పరిశోధనలో భాగంగా ఆమె 5 స్కోపస్ ఇండెక్స్డ్ పరిశోధనా పత్రాలను ప్రచురించారు.ప్రస్తుతం క్రిష్ణవేణి సిరిసిల్లలోని ఎస్.ఆర్.ఆర్.ఎస్. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ ) లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

క్రిష్ణవేణి డాక్టరేట్ సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ సుధాకర్‌తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అధ్యాపకులు, బొమ్మెన గ్రామస్థులు పలువురు అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేపట్టి విద్యా, సాంకేతిక రంగాల్లో మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.



# మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**రాయికల్ అక్టోబర్ 7 జనం సాక్షి:** మండలంలోని రామాజీపేట ప్రభుత్వ పాఠశాలలో 2001-2 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులు అంతా ఒక్కటై తోటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు.పాఠశాలలో చదివిన రవీందర్ రోడ్డు ప్రమాదానికి గురై కాలు శస్త్ర చికిత్స జరగడంతో స్నేహితునికి అండగా నిలిచేందుకు తోటి మిత్రులంతా కలిసి మిత్రుడు రవీందర్ కు రూ.21000 వేలు అందించి అండగా నిలిచారు.కష్టకాలంలో తోటి మిత్రుని ఆర్థిక పరిస్థితి గుర్తించి అండగా నిలిచిన స్నేహితులందరికి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మారుతున్న సమాజంలో ఆర్థిక వ్యత్యాసాల మధ్య ప్రేమ, అనుబంధ,స్నేహ సంబంధాలు క్షీణించిపోతున్న తరుణంలో స్నేహితులు ఆడ మగ భేదం లేకుండా అంతా కలిసి తోటి స్నేహితుడు కుటుంబానికి అండగా నిలవడం పట్ల గ్రామస్తులు,నాయకులు,ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ ఈ కార్యక్రమంలో స్నేహితుల బృందం సభ్యులు వాసరి రవి,ద్యాగ రమేష్,అయిండ్లేనీ జీవన్ రెడ్డి,ఇద్దాం గంగారెడ్డి, బొమ్మ కంటి శ్రీనివాస్,పందిరి శ్రీనివాస్,ఎనుగంటి రవి, చంద్రపాల్ తోటి స్నేహితుల బృందం పాల్గొన్నారు.

# విద్యోదయ విద్యా సంస్థలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు



**జమ్మికుంట, అక్టోబర్ 07 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విద్యోదయ విద్యా సంస్థల లోని హాస్టల్ క్యాంపస్ నందు ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలు పాఠశాల చైర్మన్ యేబూషి ఆర్యన్ కౌశిక్,మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి జ్యోతి,అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహలక్ష్మి గారల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.బుధవారం పాఠశాలలో రంగురంగుల పూలతో సద్దుల బతుకమ్మ ను అలంకరించి, ప్రత్యేకమైన నైవేద్యాలను (సద్దులు) అమ్మవారికి సమర్పించారు. ఆ తర్వాత, భక్తితో కూడిన తెలంగాణ సంప్రదాయాలకు అనుకూలంగా పాడినటువంటి పాటలు,డప్పు వాయిద్యాలు, డాన్స్ లతో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయినులు బతుకమ్మ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ యేబూషి ఆర్యన్ కౌశిక్, మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి జ్యోతి, అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి యేబూషి మహలక్ష్మి, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం వస్తువులు చోరి



**మల్యాల అక్టోబర్ 7 (జనంసాక్షి)** మల్యాల మండల కేంద్రంలోని కొత్తపేట ముత్యాల పోచమ్మ ఆలయ సమీపంలోని బంగారు పోచమ్మ ఆలయాన్ని శుభ్రం చేసే గంగాధర్ వచ్చి చూసేసరికి గర్భాలయంలోని అమ్మవారి విగ్రహం వస్తువులు మాయమైనట్లు గుర్తించి గ్రామ పెద్దలకు తెలియజేశాడు.అమ్మవారి రాతి విగ్రహంతో పాటు రెండు గంగిరెద్దుల మట్టి విగ్రహాలు,నైవేద్య కుండలు,విగ్రహం కింద ఉన్న పెద్ద రాయి కనిపించడం లేదని తెలిపాడు.దాదాపు 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయంలో ఇలా జరగడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చొప్పదండి, అక్టోబర్ 7( జనంసాక్షి): రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలంలోని కొలిమికుంట నుండి మల్లికార్జున స్వామి ఆలయం మీదుగా మల్లన్నపల్లె వరకు 3.35 కోట్ల రూపాయల నిధులతో నూతన బిటి రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. అనంతరం కొలిమికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడంతో పాటు మండలంలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి రెండిటిని సమన్వయం చేసుకుంటూ పాలన సాగిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొలిమికుంట గ్రామ సర్పంచ్ చొక్కల్ల తిరుపతి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పంజాల లక్ష్మణ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నెరువట్ల మల్లేశం, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, చొక్కల్ల కనకయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,మున్సిపల్ పాలక వర్గం, సింగిల్ విండో పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలక వర్గం,గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జ్ నిర్మాణానికి నిధుల మంజూరు

చొప్పదండి, అక్టోబర్ 7 (జనంసాక్షి): మండలంలోని భూపాలపట్నం నుండి వెదురుగట్ల వెళ్ళు దారిలో ఉన్న శిథిలావస్థకు చేరి కుంగిపోయిన బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి 157 లక్షల రూపాయల నిధులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు చేయించినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో వారి నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## మాదిగలపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు



ముస్తాబాద్ అక్టోబర్ 07 (జనంసాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మె టరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో చింతపల్లి మండల పరిధిలో మల్లేపల్లి గ్రామానికి చెందిన వివో ఏ ,మాధవి మాదిగ దళిత బిడ్డ పైన దాడి చేసినటువంటి వ్యక్తి అమర్నాథ్ పైన చట్టరీతే చర్యలు తీసుకోవాలి, మాదిలపై జరుగుతున్న దాడులు తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై అక్రమ కేసులు రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక అమాయక దళితులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి ప్రభుత్వంపై రాబోయే రోజుల్లో కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుంచు మల్లన్న, బట్టు పరశురాములు, నల్ల సంతోష్, శీలం ఎల్లయ్య, నల్ల అశోకు, దేవయ్య దళిత సంఘాల నాయకులు పాల్గొన్న రు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత షూ, సాక్స్ పంపిణీ

గంభీరావుపేట, అక్టోబర్ 7 (జనంసాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గజసింగవరం, రాజేశ్వరరావు కాలనీ, గోరంటాల గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వం అందించిన ఉచిత షూ, సాక్స్, బెల్టులను బుధవారం ఆయా గ్రామాల సర్పంచులు విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వీటిని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల్లో ప్రభుత్వం ఉచితంగా విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.అనంతరం సర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాఠశాలల కిచెన్‌షెడ్లను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్య మైన, రుచికరమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి కొమ్మిశెట్టి విజయతోపాటు, గజసింగవరం సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, రాజేశ్వరరావు కాలనీ సర్పంచ్ పిట్ల బాబు, గోరంటాల సర్పంచ్ లతిక అంజిరెడ్డి, వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంకుషాపూర్ గ్రామంలో అజిత్ 155 బిజీ 2 పత్తి రకం పంట పై క్షేత్ర ప్రదర్శన



జమ్మికుంట, అక్టోబర్ 07 (జనంసాక్షి) కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నోముల శ్రీనివాస్ అనే రైతు అజిత్ 155 అనే పత్తి రకం సాగు చేయగా కంపెనీ వారు బుధవారం రోజున క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జోనల్ మేనేజర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అజిత్ 155 బిజీ 2 అనే పత్తి రకం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందని,కాయలు దగ్గరగా ఉంటాయని,రసం పీల్చే పురుగులను తట్టుకొని అధిక దిగుబడులను ఇస్తుందని,ప్రస్తుతం మొక్కకు 70-80 కాయలను కలిగి ఉందని,పూత గూడలను కలిగి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచి కవిడే కుమారస్వామి,ఉప సర్పంచ్ కడిపికొండ కొండల్ రెడ్డి,డిస్ట్రిబ్యూటర్లు చిదురాల భాస్కర్,దోమకుంట్ల రమేష్,డీలర్ కొల్లా అశోక్ రెడ్డి,వివిధ గ్రామాల రైతులు,కంపెనీ ప్రతినిధులు, ఏరియా మేనేజర్ సురేష్,డిస్టిక్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## రోడ్డును కప్పేస్తున్న ముళ్ళ పొదల తొలగింపు

కమాన్‌పూర్, అక్టోబర్ 07, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెకు వెళ్లే ప్రధాన దారిలో స్ట్రీట్ లైట్ల వెలుతురుకు అడ్డుగా ఉన్న చెట్లను బుధవారం తొలగించారు. చెట్ల కొమ్మలు, పొదల కారణంగా రాత్రి వేళల్లో రహదారిపై వెలుతురు సరిగా పడక పాద చారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ చొరవ తీసుకుని జేసీబీ సహాయంతో రహదారికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో రాత్రివేళల్లో స్ట్రీట్ లైట్ల వెలుతురు రహదారిపై స్పష్టంగా పడే అవకాశం ఏర్పడింది. ప్రమాదాల నివారణతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

### విద్యుత్ ఏఈ స్వామికి ఘన సన్మానం



కమాన్ పూర్ అక్టోబర్ 07, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ మండల పరిధిలోని పేరపల్లి గ్రామంలో ఇటీవల 100 కేవీ నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేయించి అందుబాటులోకి తెచ్చినందుకు గాను కమాన్‌పూర్ విద్యుత్ శాఖ ఏఈ స్వామిని సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొంగోని సదయ్య మాట్లాడుతూ.. సమయానుకూలంగా స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు, దగ్గరుండి పనులు పూర్తి చేయించిన విద్యుత్ శాఖ ఏఈ స్వామికి, సిబ్బందికి రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం భారీ నిరసన ర్యాలీ..

○ సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీల ఆందోళన..

○ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం..




గోదావరిఖని,జనంసాక్షి: ఓటు హక్కు పరిరక్షణ కోసం, సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో ఇండియా కూటమి లోని భాగస్వాములైన పార్టీలతో కలిసి బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ర్యాలీ అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓట్ల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు, తొలగింపులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, జవాబుదారీతనం ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం, అన్యాయం లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిందేనని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. అలాగే సర్ ప్రక్రియపై తలెత్తుతున్న అనుమానాలు, అభ్యంతరాలు, ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ, ఐ ఎన్ టి యు సి, గంగ పుత్ర, ముదిరాజ్, యాదవ్, విశ్వ బ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ,మాల, మాదిగ, మైనారిటీ, గౌడ, మిగతా కుల సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.